# వయసు మత్తు!

## వేదగిరి రాంబాబు

ఎన్ని అర్జంటు పనులున్నా ఆఫీసునుంచి సరాసరి ఇంటికి వచ్చి ఫ్రెష్ అయిన తర్వాతే ఎక్కడికైనా వెళ్ళేది.

రూమ్‌కి చేరుకుని తలుపులు తీశాను.

గుమ్మం దగ్గర పడున్న వుత్తరాన్ని చూడగానే అది ఎవరు రాసిందో అర్థమైపోయింది.

నాన్నగారు!

ఆయన ఏం రాస్తారో కూడా నాకుతెల్సు. అయినా ఆత్రంగానే వుత్తరాన్ని చించాను.

డియర్ బాబు—

ఇంతకాలం సరైన వుద్యోగం లేదు కాబట్టి మేమూ అంతగా పట్టించుకోలేదు ఒక్కడివే వుండడం నీకూ ఇబ్బందే! చిన్న పిల్లాడివి కాదు— ఇరవై అయిదు సంవత్సరాలు నిండిన వాడివి. నీకు ఇంతగా చెప్పనక్కర్లేదు. ఎన్నో సంబంధాలు వస్తున్నాయి. సాధ్యమైనంత త్వరలో నువ్వు శలవు పెట్టి వస్తే నీ అభిప్రాయాన్ని బట్టి ఏదో ఒక సంబంధాన్ని ఫిక్స్ చేసుకోవచ్చని నా అభిప్రాయం. మీ అమ్మకూడా ఇదే అభిప్రాయాన్ని రాయమంది. కాబట్టి వెంటనే నువ్వు ఎప్పుడు వచ్చేది రాయవలసింది.

ఎప్పుడూ పెళ్ళి... పెళ్ళి... పెళ్ళి...!

ఉద్యోగం రావడం ఆలశ్యం ఇదే పాట!

అసలు ఈ పెద్దవాళ్ళకి వాళ్ళ ఆలోచనలు వాళ్ళవేగాని పిల్లల్ని సంప్రదించాలనే వుండదు. కొన్నాళ్ళపాటైనా హాయిగా వుండనీయకుండా ఈ జంఝాటమేమిటి?!

చిరాకేసింది.

ఈ ఉత్తరానికి ఇప్పట్లో జవాబు ఇవ్వకూడదని నిశ్చయించుకున్నాను.

గబగబా స్నానాదుల్ని ముగించి ట్రిమ్‌గా తయారై అలా బజార్లోకి బయల్దేరాను.

ముచ్చటగా ముస్తాబై సినిమాలకి, షికార్లకి, మార్కెట్లకి తిరిగే అందమైన ఆడపిల్లల్ని చూస్తూ, చల్లగాలిని ఆస్వాదిస్తూ తిరిగితేనే సాయంత్రాలకి సార్థకతని చేకూర్చినట్లనిపిస్తుంది! ఓపిక వున్నంతవరకూ అలా తిరిగి అందాన్ని ఆనందించి ఓపిక తగ్గగానే కనిపించిన హోటల్లో నాల్గుమెతుకుల్ని గతికి రూమ్‌కి చేరుకుని కలలు కంటూ పడుకోవడం అలవాటై పోయింది.

హైద్రాబాద్ మహానగరంలో నాకు చుట్టాలు గాని, పక్కాలు గాని లేరు. ఉద్యోగం పుణ్యమా అనే ఇక్కడికి వచ్చాను. అందుకని ఎవరైనా చూస్తారనిగాని, ఏమైనా అనుకుంటారని గాని భయం అసలు లేదు. వెనుకబడి గోలచేయక పోయినా నచ్చిన వాళ్ళని కన్నులారా చూసి ఆనందించడానికి మాత్రం భయపడాల్సిన పన్లేదు.

రంగురంగుల సీతాకోక చిలుకల్లాంట పడతులతో రోడ్లన్నీ జిగేలు మంటున్నాయి. కాదు... కాదు... నా కళ్ళని జిగేలు మనిపిస్తున్నాయి.

''బాబూరావ్...!'' పిలుపుతో నా అందాల వూహాలోకంలోంచి ఇవతలికి వచ్చి పడ్డాను.

**జయ అప్పటి నుంచి నాతో మాట్లాడడం మానేసింది. నన్ను తప్పించుకుని తిరగసాగింది. సరిగ్గా నెల రోజులు కూడా తిరక్కుండానే వాళ్ళ నాన్నగారికి ఆవూరు నుంచీ ట్రాన్స్‌ఫరై పోయింది. వెళ్ళేప్పుడు కూడా ఆమె నాతో మాట్లాడలేదు.**

ఇక్కడ నన్ను పిలిచేది ఎవరబ్బా?

వెనక్కి తిరిగాను.

నవ్వుతూ నిల్చున్న ఆమెని చూసే సరికి ఆనందంతో వుక్కిరి బిక్కిరయ్యాను.

జయలక్ష్మి!

మళ్ళీ ఎన్నాళ్ళకి చూసాను!!

వయసుతో పాటు ఆమె అందమూ పెరిగింది.

''ఏమిటీ అలా చూస్తున్నావ్! నన్ను గుర్తుపట్టలేదా?'' చిన్నగా నవ్వుతూ దగ్గరకి వచ్చింది.

నిన్ను గుర్తు పట్టక పోవడమా? ఇన్‌సల్ట్! నన్ను నేనైనా మరచిపోగలనుగాని నిన్నెలా మరచిపోతాను...?!

''హఠాత్తుగా కనిపించేసరికి ఆశ్చర్యం వేసింది...'' ఆ అందం ముందు నిలబడడానికే కంగారుగ్గా వుంది. నాలో వువ్వెత్తున ఎగిసి పడుతున్న విపరీత భావాలు నాకు తెలికుండానే తడబాటుని కలిగించాయి.

''నిన్నిక్కడ అనుకోకుండా చూసే సరికి నాకూ ఆశ్చర్యం వేసింది. అయినా నీకులాగా మాటాపలుకు లేకుండా వున్నానా?'' మళ్ళీ నవ్వింది.

వద్దు జయా! అలా నవ్వద్దు ప్లీజ్!! నువ్వలా నవ్వితే నేను పిచ్చివాణ్ణయిపోతాను!

''హైద్రాబాద్‌లోనే వుంటున్నావా?'' అడిగింది.

''ఉద్యోగం పుణ్యమాని ఇక్కడికి చేరుకుని ఆరునెలలైంది. హోటల్ భోజనం, రూమ్ నిద్ర...'' నవ్వాను.

''పరవాలేదు మాటలు నేర్చావే...''

నిన్నలా చూస్తుంటే మాటలే కాదు పాటలు కూడా వచ్చేస్తాయి. అనాలనుకున్న ఆ మాటల్ని సభ్యత గొంతులోనే నొక్కేసింది.

''నువ్వూ ఇక్కడే వుద్యోగం చేస్తున్నావా?''

''ఇక్కడ వుద్యోగం చేసేది నేను కాదు-మా ఆయన!''

ఉలిక్కి పడ్డాను.

ఈ అందం పరాయిదై పోయిందా! హఠాత్తుగా నా చూపులు ఆమె పాదాలను తాకాయి. కాళ్ళకున్న మట్టెలు తళుక్కున మెరిసాయి.

''నల్లకుంటలో వుంటున్నాము. రేపాదివారం మా ఇంటికి రాకూడదూ?'' నా ఆలోచనలకి అందకుండా గబాగబా మాట్లాడేస్తోంది ఆమె.

తప్పకుండా వస్తాను. ఒక్క ఆదివారమేమి ఖర్మ రోజూ వస్తాను. నిన్ను చూడడానికి!

హేండ్‌బేగ్‌లోనుంచి ఓ చిన్న కాగితాన్ని తీసి దానిమీద తన ఇంటి వివరాల్ని రాసి అందించింది.

ఆ కాగితాన్ని అందుకునేప్పుడు ఆమె చేతివేళ్ళు తగిలాయి. జివ్వున షాక్ తగిలింది. చటుక్కున చేతిని వెనక్కి లాక్కున్నాను. కిసుక్కున నవ్విందామె.

జయా! ప్లీజ్ డోంట్ లాఫ్...! నీ నవ్వు




నాలోవున్న సభ్యతని నాశనం చేస్తోంది!

"తప్పకుండా వస్తావుకదూ?"

"ఇవాళ సోమవారం... ఆదివారమంటే ఆరురోజులుంది. అంతవరకూ రావద్దంటావా?"

నా ప్రశ్న నాకే వెగటుగా అనిపించింది.

"అంతకన్నాముందే నువ్వు వస్తానంటే ఇంకా ఆనందం... అవునూ! ఇప్పుడే నాతో ఎందుకు రాకూడదూ?" అమె అలా అడిగేసరికి విపరీతమైన ఆనందం వేసింది.

నాకులాగానే ఆమె ఆలోచిస్తోందా? పెళ్ళయినా కూడా ఆమెకి నామీదున్న అభిమానం తగ్గిపోలేదా?

నా భావాల్ని ఆమె చదివేయకుండా జాగ్రత్త పడసాగాను.

"ఇప్పుడు కాదు... రేపో ఎల్లుండో వస్తాను..." వెంటనే వెనకబడి వెళ్తే బాగుండదనే అనుమానం అలా మాట్లాడేటట్లు చేసింది.

"యు ఆర్ వెల్‌కమ్ ఎట్ ఎనీ మూమెంట్... వస్తాను. ఆయన ఆఫీసునుంచి వచ్చేసి వుంటారు. నాకోసం ఎదురు చూస్తూ వుంటారు..." అటుగా పోతున్న ఆటోని కేకేసి, సాధ్యమైనంత త్వరలో వాళ్ళింటికి రమ్మని మరోసారి చెప్పిమరీ ఆటోలో వెళ్ళిపోయింది.

జయలక్ష్మి వెళ్ళిపోయినా ఆమె తాలూకు మధుర స్మృతులు మాత్రం నా మనసుని పూర్తిగా కమ్మివేసాయి. భోంచేసి రూమ్‌కి చేరుకున్న తర్వాత కూడా ఆమె ఆలోచనలు నన్ను విడిచి పెట్టలేదు.

పదేళ్ళగతంలోకి నా ఆలోచన్లు పరుగెత్తాయి.

జయావాళ్ళు మా పక్కింటిలో అద్దెకి దిగారు. మా ఇద్దరిదీ ఒకే వయసు కావడంతో త్వరలోనే మంచి స్నేహమైంది... ఇద్దరిదీ ఒకే క్లాసుకూడా కావడంతో కలిసే స్కూల్‌కి కూడా వెళ్ళేవాళ్ళం.

మారెండు కుటుంబాల పెద్దల మధ్యకూడా స్నేహం ఎంపొందడంతో మా స్నేహం మరింత బలపడింది.

జయకి లెక్కలు సరిగ్గారావు. నాకేమో లెక్కలంటే మంచి నీళ్ళప్రాయం!

అందుకని ఆమెకి లెక్కలని చెప్పాలని తెగ ప్రయత్నించేవాణ్ణి. తనూ శ్రద్ధగానే వచ్చేది. కానీ లెక్కలు నేర్చుకునేదికాదు, నేను చెప్తుంటే నామొహంలోకి చూస్తూ కూర్చునేది.

అరగంట సేపువాగి "అర్థమైందా?" అంటే "నీ పెదాలు కదుల్తున్నాయిగాని మాటలు నా చెవికి చేరడంలేదు" అనేది.

నాకు వళ్ళు మండేది.

కోపంగా కింది పెదవిని ముని పంటితో కొరికే వాణ్ణి.

"వద్దు... వద్దు... ఆ పెదాల్ని అలా కొరికేయకు... అసలే ఎర్రటి పెదాలు..." మరింత వుడికి పోయేవాణ్ణి.

జన్మలో మళ్ళీ ఆమెకి లెక్కలు చెప్పగూడదనుకునే వాణ్ణి. కానీ "నాకీ లెక్క అర్థంకాలేదు. చెప్పవూ..." అంటూ ఆమె వచ్చేసరికి ఆ విషయాన్ని మరచిపోయేవాణ్ణి.

ఏ అరగంటో కంఠ శోషపడ్డ తర్వాతగానీ ఆమె నేను చెప్పేది వినడంలేదని అర్థంచేసుకునే వాణ్ణికాదు.

ఆ రోజుని నేనెప్పటికీ మరచిపోలేను—

బయట వర్షం పడుతోంది.

ఇంట్లో ఎవ్వరూ లేరు. వాళ్ళ వాటాలో జయ, మా వాటాలో నేను మాత్రమే వున్నాం.

"నాకీ లెక్క చెప్పవా?" అంటూ పుస్తకాన్ని పుచ్చుకుని వచ్చింది జయ.

ఆ లెక్కని ఆమెకి అర్థమయ్యేలా చెప్పడం మొదలు పెట్టాను. పూర్తిగా ఎక్స్‌ప్లెయిన్ చెయ్యడం అయిపోయినా ఆమె నా వంక చూస్తూనే వుంది.

"ఏం? అర్థంకాలేదా?" అడిగాను.

జయ జవాబియ్యలేదు.

"నిన్నే...!?" గట్టిగా అరిచాను.

"నువ్వు మాట్లాడేటప్పుడు అందంగా కదిలే ఆ పెదాల్ని చూస్తే ఏమనిపిస్తోందో తెల్సా... చటుక్కున వాటి నందుకుని కొరికేయాలనిపిస్తోంది."

ఆమె అలా అంత ధైర్యంగా అనేసరికి నాకు చమటలు పట్టేశాయి. జయ మొండిధైర్యం నాకు తెల్సు!

"ఛ... ఛ... ఏమిటా పాడు మాటలు" చిరాకు పడ్డాను.

"పాడు మాట కాదు. నా మనసులో వున్నమాట!" నాకన్నా ఆమె ఎప్పుడూ ధైర్యవంతురాలే.

"చూడు జయా! మన పెద్దలు మన కిచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగ పరచుకుంటే ముందు ముందు బాధపడాల్సి వస్తుంది... ఈ విషయాలు వాళ్ళకి తెలిస్తే వాళ్ళముందు తలెత్తుకుని తిరగ్గలమా" నచ్చచెప్పసాగాను.

జయ నా మాటల్ని వినిపించుకోకుండా ఏమేమో మాట్లాడ సాగింది. అక్కడ వుండడం భయం వేసి చటుక్కున చెప్పుల్ని వేసుకుని ఆ వర్షంలోనే బయటికొచ్చేసాను. తర్వాత ఎప్పుడో నేనింటికి చేరుకునేసరికి వాళ్ళింట్లోవాళ్ళు మా ఇంట్లో వాళ్ళు అందరూ వచ్చేశారు.

జయ అప్పటి నుంచి నాతో మాట్లాడటం మానేసింది. నన్ను తప్పించుకుని తిరగసాగింది. సరిగ్గా నెలరోజులు కూడా తిరక్కుండానే వాళ్ళ నాన్న గారికి ఆవూరు నుంచీ ట్రాన్స్‌ఫరై పోయింది. వెళ్ళేటప్పుడు కూడా ఆమె నాతో మాట్లాడలేదు.

అలాంటి జయ ఇన్నేళ్ళ తర్వాత హఠాత్తుగా కనిపించి మొదటికన్నా ప్రేమగా పలకరించింది. అంటే నా మీద ఆమెకున్న 'ప్రేమ' ఏమాత్రం తగ్గలేదన్నమాట!

అప్పట్లో చిన్నవాణ్ణి. నాకు చాలా విషయాలు తెలీవు. ఇప్పుడు చేతికి అందివచ్చిన అవకాశాన్ని చెయ్యిజారనివ్వదలచుకోలేదు.

జయగురించి తియ్యటి కలలతో ఆ రాత్రి నిద్ర సరిగ్గా పట్టలేదు. మర్నాడు ఆఫీసులో కూడా పని మీదకి మనసు పోలేదు.

పర్మిషన్ తీసుకుని పెందలాడే జయవాళ్ళింటికి బయల్దేరాను. అలా బయల్దేరితే వాళ్ళాయన కూడా వుండడని ఆశ!

ఆమె ఇచ్చిన అడ్రసు ప్రకారం ఇంటికి చేరుకున్నాను. నన్ను చూస్తూనే ఎంతో ఆనంద పడింది జయ.

ఈ ఆనందం నీకు శాశ్వతం చేస్తాను జయా!

"అక్కడే నిలబడి పోయావేం? రా లోపలికి" నవ్వుతూ ఆహ్వానించింది.

నవ్వితే ఆమె అందం విజృంభిస్తుంది. కొన్ని క్షణాల్లో ఆ అందాన్ని నా సొంతం చేసుకోబోతున్నాను. ఆమెనే చూస్తూ మంత్రించిన వాణ్ణిలా లోపలికి అడుగుపెట్టి సోఫాలో కూర్చున్నాను.

"వన్‌మినిట్ కాఫీ తీసుకువస్తా..." ఆమె లోపలికి వెళ్ళింది.

ఇంక కాలాన్ని వృధా చేయకూడదని పించింది. ఆమె వెనుకే లోపలికి వెళ్లాను. ఇదే మంచి సమయం.

"నిన్ను చూడగానే నాకు ప్రాణం లేచి వచ్చింది" కాఫీ కలుపుతోంది.

నాకూ ప్రాణం లేచొచ్చింది. వెనుక నుంచే ఆమెను నా బాహువుల్లో బంధించి వేయాలని రెండడుగులు ముందుకేశాను.

"నీలాంటి మంచి స్నేహితులు దొరకడం నిజంగాఎంతో అదృష్టం. అప్పట్లో నా తెలీనితనాన్ని నువ్వు ఏమాత్రం అవకాశంగా వినియోగించుకున్నా నా జీవితం నాశనమై పోయేది. నువ్వు అప్పుడు చెప్పిన మాటల్ని నేను



ఇడియట్

"ప్రతి విషయాన్ని అలా తెలిసినట్లు మాట్లాడకూడదు? అలా మాట్లాడే వాడిని 'ఇడియట్' అంటారు" క్లాసులో మాష్టారు సురేష్‌ను హెచ్చరించారు.


"ఈ విషయం మీకు బాగా తెలుసా మాష్టారూ!" సురేష్ అడిగాడు.

"ఓ? ఖచ్చితంగా?" జవాబు చెప్పిన రెండు క్షణాల తర్వాత తాను అన్నది అర్థమైంది మాష్టారికి. సురేష్ ముసిముసిగా నవ్వుకోసాగాడు.

—జూపిటర్.

ముక్కుమీద

Mallik



చిల్లర

కండక్టర్ ఉద్యోగంకి ఇంటర్వ్యూకి వెళ్ళాడు ఏకదంతం.

“దెబ్బయి పైసలుటిక్కెట్టు తీసుకొన్న ప్యాసింజరు రూపాయిస్తే తిరిగి చిల్లర ఎంత యిస్తావు!” అడిగాడు ఇంటర్వ్యూ అధికారి.

“పావలా చేతులో పెట్టి అయిదు పైసలు దిగేటప్పుడు తీసుకో మంటాను” చెప్పాడు ఏకదంతం.

“వెరీగుడ్... సెలక్టడ్” అన్నాడు ఆఫీసరు.

—కె.వి.సత్యనారాయణమూర్తి
(కొండసముద్రం)

ఎప్పుడూ మరవలేను. అప్పుడు కోపమనిపించినా ఆ తర్వాత నీతో అలా ప్రవర్తించినందుకు ఎంతో బాధ పడ్డాను. నువ్వుఅంత పవిత్రంగా ప్రవర్తించబట్టే ఇప్పుడు మనమింత ఆనందంగా మాట్లాడుకోగలుగుతున్నాం. నిజంగా నువ్వెంత మంచి మనిషివి...!”

జయ మాటలు నాకాళ్ళని బంధించి వేశాయి. ముందుకు అడుగుపడలేదు.

అంత వరకూ నా మనసులోవున్న దుర్మార్గపు ఆలోచనలన్నీ ఒక్కసారి రెక్కలు గట్టుకుని ఎగిరిపోయాయి.

నాకన్నా ఆమె ఎంతో పెరిగి పోయినట్లనిపించింది..!

మా ఇద్దరి వయసూ ఒకటే! అయినా ఎంత తేడా! అప్పటి ఆమె ఆలోచనల స్థాయిలోనే ఇప్పుడు నేనున్నాను.

ఆడవాళ్ళు మానసికంగా ముందు పెరుగుతారు కాబట్టే భార్యా భర్తలలో భార్య వయసు తక్కువ వుండాలని మనవాళ్ళు నిర్ణయిస్తుంటారని కూడా అప్పుడు అనిపించింది నాకు.

వయసు మత్తు నన్నింకా పూర్తిగా ఆవహించి వుందికాబట్టే ఏ ఆడపిల్ల నవ్వుతూ కనిపించినా నాకు ఒకటే భావం కలుగుతోంది.

ఆమె ఇచ్చిన కాఫీని గటగటా తాగేసి మళ్ళీ వస్తానని వచ్చేసాను. మరికొద్ది సేపు వుండమని ఆమె ఎంత బతిమాలినా వుండబుద్ధికాలేదు. మనసులోని మాలిన్యాన్ని పూర్తిగా కడిగేసినప్పుడే తిరిగి ఆమె దగ్గరకి వెళ్ళాలనీ నిశ్చయించుకున్నాను.

చకచకా రూమ్‌కి చేరుకుని వెంటనే “మీకు అన్ని విధాలా నచ్చిన సంబంధాన్ని చూసి నిశ్చయించండి. మీ నిర్ణయమే నా నిర్ణయం” రాసి పడేసిన తర్వాత కొద్దిగా స్థిమితంగా అనిపించింది.

*

